

# బాపు విశ్వరూపం 21

ఓ సంస్థ లోగో రూపొందించడం అంత సామాన్యమైన విషయం కాదు. వారు తయారుచేసే ఉత్పాదనను సూచించాలి, యాజమాన్యం నమ్మకాలు, సెంటిమెంట్స్ ప్రతిబింబించాలి. క్లుప్తంగా ఉండాలి, పిక్టోరియల్‌గా, అందంగా ఉండాలి.

ఈ కళలో బాపు సిద్ధహస్తులన్న విషయం ఆంధ్రదేశమంతటా తెలుసు. బాపు గారి చేత లోగో వేయించుకుంటే జయం కలుగుతుందని సినీరంగంలోను, పత్రికారంగంలోను సెంటిమెంటు కూడా ఉందంటారు. బాపు గారు తీర్చిన కొన్ని లోగోల లోగిలిలోకి అడుగుపెడదాం -

INDUS HOSPITALS

తానా ఆంధ్ర మహాసభలు ... న్యూయార్క్ 1993

శ్రీరామకృష్ణ మాతాపిత జీవనసంధ్య

ఇండస్ హాస్పటల్ వారి లోగో చూస్తే ఏమైనా గుర్తొస్తోందా? ఇండస్ వ్యాలీ (సింధులోయ) తవ్వకాలలో బయటపడిన మట్టిముద్ర కదూ అది. ఒక్కసారి చూస్తే చాలు, రెండోసారి ఆ మహిషముద్ర చూడగానే వెంటనే గుర్తొస్తుంది కంపెనీ పేరు 'ఇండస్' అని. పబ్లిసిస్టుగా కెరియర్ ప్రారంభించిన బాపు ఇటువంటి విషయాలు బాగా తెలుసు.

తానా వారికి వేసిన బొమ్మ చూడగానే 'స్టాట్యూ ఆఫ్ లిబర్టీ' గుర్తుకువచ్చి అమెరికా సంబంధం ఆటోమెటిక్‌గా మైండ్‌లో ఎస్టాబ్లిష్ అయిపోతుంది. పళ్లే చూస్తే సభలకు వస్తున్న ఆహూతులకై చేపట్టిన పన్నీరుబుడ్డి కనబడి, తెలుగుతనం పరిమళాలు అద్దినట్టు అర్థం అవుతుంది.

శ్రీరామకృష్ణ మాతాపిత జీవనసంధ్య లోగోలో పొద్దు వాటారడంతో బాటు, చేతికర్ర వల్ల వృద్ధులు సూచింపబడ్డారు. జస్ట్ ఓ ముడి ఏర్పాటు చేసి వెనుకనున్నది స్త్రీ అని సింపుల్‌గా చెప్పేశారు.

సాంస్కృతిక పత్రిక ప్రభవ

పత్రిక మన మాస పత్రిక

కౌముది సకుటుంబ మాసపత్రిక

సిరిమల్లె సంసార పక్షపత్రిక

ప్రభవించడం అంటే ఉద్భవించడం, కొత్తగా పుట్టుకురావడం. ప్రభవ అక్షరాలు ఒకదాని కింద వేర్వేరు సైజుల్లో ఏర్పర్చి ఆ అనుభూతి కలిగించారు. 'భ' తలకట్టు 'వ'కు, 'వ' తలకట్టు 'భ'కు ఎంత ఇంపుగా అమిరాయో చూడండి. అలాగే 'పత్రిక' లోగోలో కూడా అక్షరాలను ఒకదానికి మరొకటి చక్కగా ముడివేశారు బాపు.

'ఆస్తికభూమి' లోగోలో శివకేశవుల అభేదం పాటించబడింది. ఒకపక్క త్రిశూలపాణి, మరొకపక్క కోదండధారి. 'శ్రీ చాముండీ చిత్ర'లో చాముండేశ్వరి నేత్రయుగమే కాదు, ముక్కంటి భార్య అని కూడా సూచించారు.

ఆస్తిక భూమి ఆధ్యాత్మిక మాసపత్రిక

శ్రీ చాముండీ చిత్ర

PPI PRASAD PICTURES INTERNATIONAL

'గీతాంజలి'లో అంజలి ఘటించే అమ్మాయి, 'కృష్ణా ఫామ్స్'లో గోపాలకుడు, 'స్వాతి'లో తృష్ణ తీర్చడానికి దిగివచ్చిన అప్సర, 'యుక్తా'లో యూనియన్ జాక్, 'సహోదయ' లో కన్నులు వాల్చిన గృహిణి, 'నవతాలయం'లో భిన్నమతచిహ్నాలు - ఆగి, పరికించినప్పుడే బాపు ఘనత అవగతమయ్యేది. పి.పి.ఐ. లోగోలో చూడండి. ఇంటర్నేషనల్ (గ్లోబ్) అనీ సినిమాకు సంబంధించినది అనీ (ఫిలిం ముక్క) రంగులీనే లోకం (నెమలి పింఛం) అనీ అనేక సజెషన్స్ ఉన్నాయి.

'హాసం' లోగో కాస్త ఆధునిక గృహిణి మందహాసం చిందిస్తూ సరస్వతి అవతారమెత్తినట్టు చూపారు బాపు. వీణ బదులు గిటారు చేపట్టడమే కాదు, ఒక చేతిలో సిడి, మరొక చేత ఇంటర్నెట్ ఎడిషన్‌కు సంకేతంగా విద్యుత్ పాశాన్ని ధరించి హాస్య-సంగీతాల మేళవింపుకు ప్రతీకగా నిలిచింది. ఈ అపూర్వసృష్టితో మమ్ములను ధన్యులను చేశారు బాపు. ■

*This feature is sponsored by*

icon infra

- Builders
- Developers
- Contractors

☎: 55340855/955

*Currently converting your dreams into concrete form*

icon infra

at **Satyanarayana Enclave, Madinaguda, Hyderabad-50**